"ప్రభుత్వంలో పాల్గొనడాన్ని నిరాకరించే తెలివిగలవారిని బాధించే శిక్ష, పనికిమాలినవాని ప్రభుత్వం కింద యాతనపడడమే"

- ప్లేటో

**ఐ వాచ్**

భారతదేశాన్ని మార్చేందుకు ఒక పౌరుల ఉద్యమం

మానవ వనరు

ఎంటర్‌ప్రైజ్

ఆర్థిక వ్యవస్థ

ఆర్థిక శక్తిగా, ఒక అభివృద్ధిగాంచిన దేశంగా

# భారతదేశాన్ని మార్చడం

విద్య మరియు తర్ఫీదు

నాయకత్వం

పరిపాలన

"గత 58 ఏళ్ళుగా, 1947 తర్వాత, ఇంచుమించుగా మన అభివృద్ధి అంతా భారతీయ జనాభాలోని పై 200 మిలియన్ ప్రజలవైపే నిర్దేశితమయిందనిపిస్తోంది. దీనిని మార్చాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, మిగిలిన 900 మిలియన్ల భారతీయ ప్రజలకు లాభం చేకూరనంతవరకు, ఈ దేశం అభివృద్ధి గాంచిన దేశంగా ముందుకు సాగలేదు గనక."

- ఐ వాచ్

# అమర్ స్ఫూర్తి

భారతదేశం, దేశంగా కాగలదన్న విషయాన్ని ఎంతో చక్కగా వివరించిన **రబీంద్రనాథ్ టాగోర్** మాటలలో-



*"ఎక్కడ మనసులో భయం లేకుండా, తలెత్తుకు తిరగగలమో;*
*ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా లభిస్తుందో;*
*ఎక్కడ ప్రపంచం స్వదేశపు ఇరుకు గోడలవలన ముక్కలు ముక్కలుగా చీలిపోదో;*
*ఎక్కడ మాటలు నిజాల లోతుల్లోంచి వెలువడతాయో;*
*ఎక్కడ అలుపుసొలుపెరుగని శ్రమ పరిపూర్ణతవైపు చేతులు చాస్తుందో;*
*ఎక్కడ సుస్పష్టమైన వివేక ప్రవాహం నిర్జీవమైన అలవాటు యొక్క*
*నిరాశామయ ఎడారి ఇసుకలో ఇంకిపోయి దారితప్పదో;*
*ఎక్కడ సదా విస్తృతమయే ఆలోచన, క్రియవైపు మనసును నీవు నడిపిస్తావో;*
*ఆ స్వేచ్ఛామయ స్వర్గంలోకి, నా తండ్రీ, నా దేశం మేల్కొని సాగనీ."*

ఆధారం: గీతాంజలి కవిత XXXVకి స్వేచ్ఛానువాదం

# ఐ వాచ్ గురించి

**ఐ వాచ్** "భారతదేశాన్ని మార్చేందుకు" జాతీయ పౌరుల ఉద్యమం. "**ఐ**" అంటే (ఇండియా) భారతదేశం, భారతీయులు, మీరు, నేను. '**వాచ్**' అంటే, దేశంలో ఏం జరుగుతోందో మనం 'కనిపెట్టి' చూస్తూ, మెరుగుదల కోసం, జాగృతికోసం పౌరులకు వాటి గురించి నివేదించడం. **ఐ** చిన్న అక్షరం ఎందుకంటే, అణుకువతో మాత్రమే మనం నిజాన్ని గ్రహించగలమని మన గురువులు ఎల్లప్పుడూ మనకు బోధిస్తూ వచ్చారు గనక. **ఐ వాచ్**, ముంబయి, ఇండియా ప్రధాన కార్యాలయంగాగల రిజిస్టర్ చేయబడిన ధార్మిక సంస్థ. **ఐ వాచ్**కి పంపిన విరాళాలు 80జి ఇన్కమ్ ట్యాక్స్ లాభాలకు అర్హమవుతాయి. చెక్కులను ఐ వాచ్, 211, ఒలింపస్, ఆల్టమౌంట్ రోడ్, ముంబయి-400 026కి పంపాలి.

# అంకితం

ఈ సమర్పణ 35 సంవత్సరాలుకన్న తక్కువగల యువతకు మరియు **760 మిలియన్ల భారతీయులకు** ప్రత్యేకంగా అంకితం చేయబడుతోంది

# రచయిత గురించి

**ఐ వాచ్** యొక్క స్థాపక ధర్మకర్త, క్రిషన్ ఖన్నా, ఐఐటి ఖరగ్పూర్ 1961 బ్యాచ్‌కి చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రులు. వీరు వ్యాపారంలో, పరిశ్రమలో, నిర్వహణలో మరియు బోధించడంలో 44 ఏళ్ల అనుభవంగల సాంకేతికవేత్త. వీరు భారతదేశంలోనూ, 5 ఖండాలన్నింటిలోనూ విస్తృతంగా పయనించారు మరియు యుఎస్ఎ, కెనడా, బ్రెజీల్, యుకె, స్వీడన్, జర్మనీ, ఇటలీ, ఇరాన్, చైనా, కొరియా, తైవాన్, సింగపూర్, జపాన్, ఆస్ట్రేలియాలోని సంస్థలతో 14 సంయుక్త వెంచర్స్/వ్యాపార భాగస్వామ్యాలలో వ్యవహరించిన వారు. వీరు జర్మనీ మరియు జపాన్‌లో దాదాపు 6 ఏళ్ళు పని చేశారు. వీరు 1996లో భారతదేశ ప్రధానమంత్రి ద్వారా నేషనల్ సిటిజన్ బహుమతి గ్రహీత. 1992లో వృత్తి, వ్యాపార ఉపాధిని విడిచిపెట్టి జాతీయ నిర్మాణం మరియు భారతదేశాన్ని మార్చడం అన్న అంశాల యాత్రను ప్రారంభించారు.



# ఇందులోని విషయాలు


| | వ్యాసం యొక్క వర్గీకరణ | పేజీ నంబర్లు |
|---|---|---|
| 1. బహుశ మీకు తెలియని భారతదేశం | (పరిపాలన) | 4 & 5 |
| 2. భారతదేశాన్ని మార్చడం- మార్పుకు చర్చనీయాంశాలు | (పరిపాలన) | 6 |
| 3. పరిచయం, ఉద్దేశం, లక్ష్యం | (నాయకత్వం) | 7 |
| 4. ఆర్థిక మరియు వాణిజ్య సంస్కరణలు | (నాయకత్వం) | 8 |
| 5. భారతదేశం యొక్క పరిపాలన మరియు నియంత్రణ | (నాయకత్వం) | 9 |
| 6. దేశంగా భారతదేశం | (నాయకత్వం) | 10 |
| 7. మనసు, శరీరం, సమాజంతో ముడిపడిన మానవ వికాసం | (మానవ వనరు) | 11 |
| 8. ప్రాథమిక విద్య మరియు 100% పనికొచ్చే అక్షరాస్యత | (మానవ వనరు) | 12 |
| 9. వృత్తి విద్య మరియు తర్ఫీదు- భారతదేశానికి నిజంగా విజయాన్నిచే కూర్చేవి | (మానవ వనరు) | 13 |
| 10. ఎంటర్‌ప్రైజ్ నైపుణ్యాల వికాసం మరియు వృత్తి విద్య యొక్క ప్రయోజనాలు | (మానవ వనరు) | 14 |
| 11. భారతదేశంలో 'విద్య యొక్క తీరుతెన్నులు' | (మానవ వనరు) | 15 |
| 12. హెచ్‌ఆర్‌డి- ఉద్యోగం మరియు నిరుద్యోగం | (మానవ వనరు) | 16 |
| 13. భారతదేశంలోని 'ఉద్యోగాల తీరుతెన్నులు' | (మానవ వనరు) | 17 |
| 14. పేలకుండా చూడాల్సిన జనాభా బాంబు | (మానవ వనరు) | 18 & 19 |
| 15. మంచి పరిపాలన భారతదేశాన్ని అధిరాజ్యంగా మార్చగలదు | (పరిపాలన) | 20 |
| 16. మంచి పరిపాలన & అమోఘమైన నియంత్రణ = మాయమయే లంచగొండితనం | (పరిపాలన) | 21 |
| 17. ప్రపంచ స్థాయికి చెందిన పరిపాలన- భారతదేశం ఎందుకు, ఎలా చేసి తీరాలి | (పరిపాలన) | 22, 23 & 24 |
| 18. భారతదేశం కోసం ఒకే ఆంశంగల క్రియాత్మక ప్రణాళికీకరణ | (పరిపాలన) | 25 |
| 19. అసలైన, నిజమైన భారతదేశం | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 26 |
| 20. దారిద్ర రేఖ మరియు సంబంధిత సమాచారం | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 27 |
| 21. ప్రపంచ మార్కెట్ల కోసం ఎలా ప్రణాళిక వేయడం- సరిచూసుకునేందుకు ఒక జాబితా | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 28 |
| 22. స్మాల్ మీడియమ్ ఎంటర్‌ప్రైజెస్ (ఎస్‌ఎమ్‌ఇలు) | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 29 |
| 23. భారతదేశం అంతర్జాతీయ కేంద్రం కావాలి | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 30 |
| 24. ఎస్‌ఎమ్‌ఇల ప్రాధాన్యత | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 31 |
| 25. చైనా-భారతదేశాలను పోల్చే పట్టిక, నన్ను పట్టుకోగలిగితే పట్టుకోండి? | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 32 |
| 26. ఎన్నిక చేయబడిన దేశాలతో పోలిక | (ఆర్థిక వ్యవస్థ & ఎంటర్‌ప్రైజ్) | 33 |
| 27. పాఠకుని కోసం నోట్స్ | (సామాన్య విషయం) | 34 & 35 |
| 28. సంవత్సరానికి 10% నుండి 14% కు జిడిపి పెరుగుదలకు క్రియాత్మక ప్రణాళిక | (సామాన్య విషయం) | బ్యాక్ కవర్ |


కవర్ డిజైన్ ఇతివృత్తం '**చీకటి** నుండి వెలుగులోకి"

# భారతదేశాన్ని మార్చడం

**ఒక ఆర్థిక శక్తిగా మరియు అభివృద్ధి చెందిన దేశంగా**

మార్చేందుకు కింది క్రియాత్మక ప్రణాళికల కోసం మా సలహాలు:-

## ప్రాధాన్యత 1- సంబంధిత హెచ్ఆర్‌డి, విద్య మరియు తర్ఫీదు

**1. పనికొచ్చేందుకు వీలుగా** 100% ప్రాథమిక అక్షరాస్యత. ఏ భారతీయ భాషనైనా చదవడం, రాయడం 40 నుండి 60 గంటలలో నేర్చుకోవడం. రోజుకు 1 గంట చొప్పన వారంలో 5 రోజులపాటు దాదాపుగా 500 మిలియన్ల ప్రజలు 3 ఆర్ లు నేర్చుకోవాలి (చదవడం, రాయడం, లెఖ్ఖల చదువు).

**2. ప్రాథమిక, మాధ్యమిక విద్య-** *చదువు మానేసే పిల్లల సూచిని 94% నుండి 10%కి తగ్గించాలి.*

**3. ఎంటర్‌ప్రైజ్ నైపుణ్యాల వికాసం** లేక **ఇఎస్‌డి.** ఇది క్లాసు 1 నుండి ప్రారంభించి 12వ క్లాసు వరకు కొనసాగాలని మా సలహా. ఇఎస్‌డి, **'ఎంటర్‌ప్రైజెస్ గురించి, అసలైన ప్రపంచం ఎలా సాగుతోందన్న విషయం గురించి'.** *ఇది యువత, భవిష్యత్తులో ఏ వృత్తిని ఎంచుకోవాలో నిర్ణయించుకునేందుకు తోడ్పడుతుంది.* ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ఇందుకు వారానికి రెండు గంటలు మాత్రమే కావాలి.

**4. వృత్తి విద్య మరియు తర్ఫీదు** లేక **విఇటి-** విఇటి యువతకు, ఒక **నైపుణ్యాన్ని** లేదా ఒక **యోగ్యతను** లేదా ఒక **వాణిజ్యాన్ని** నేర్పుతుంది. వ్యక్తి ఏదో ఒక నైపుణ్యంగల వృత్తిని చేర్చుకోవడం జరుగుతుంది! అభివృద్ధి చెందిన దేశాలలో **95%** యువత విఇటి కోసం వెళతారు. ప్రపంచం యొక్క జిడిపిలో **1.5%** మాత్రమే అయిన **ఐటి** రంగానికి బహుశ భారతదేశంలో 50,000 ప్రైవేట్ తర్ఫీదు కేంద్రాలు ఉన్నాయితప్ప, మిగిలిన **98.5%** నైపుణ్యాలు/వాణిజ్యాలు/యోగ్యతలను సాధించేందుకు అవసరమైన తర్ఫీదు కేంద్రాలు ఎక్కడున్నాయి?

**5. విద్య ఉదారంగా సమకూర్చండి-** అన్ని రకాల విద్యలపై నియంత్రణను తొలగించి ప్రభుత్వేతరంగా చేయండి. భారతదేశాన్ని **విద్యకు కేంద్రంగా** రూపొందించండి.

**6.** విద్యావిధానాన్ని **ప్రభుత్వేతరం చేసి, విదేశాలలోని భారతీయుల్ని (ఎన్ఆర్‌ఐలను)** పాల్గొననివ్వండి. ప్రభుత్వం హైస్కూల్ విద్య వరకు మాత్రమే కేంద్రీకరించాలి.

**7. ప్రతి ప్రాంతంలో పారిశ్రమిక వ్యవస్థలు-** రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలలో పారిశ్రామిక ప్రోత్సాహక వ్యవస్థలను నెలకొల్పాలి. **97%** కొత్త ఉద్యోగాలు *అసంఘటిత రంగంలోనూ, ఎస్ఎమ్ఇల లోనూ ఉన్నాయి. యువత కోసం మనం నైపుణ్యాన్ని ఏర్పరచాలి.*

## ప్రాధాన్యత 2- కేంద్ర ప్రభుత్వ విధానాలలో మార్పులు

1. **ఎస్ఎస్ఐ** (చిన్న తరహా పరిశ్రమలకు)కి ప్రత్యేక రక్షణను తీసివేయాలి. ప్రత్యేక రక్షణతో మేలు కన్న హాని ఎక్కువ.
2. **'కార్మిక/ఉద్యోగ చట్టాలను' సవరించండి-** *స్థానిక వ్యవస్థలకు, సంస్థలకు వాటికి సమాన స్థాయిలో వ్యవహరించగల రంగాన్ని సమకూర్చండి.*
3. ఉద్యోగావకాశాల ఉత్పత్తి కోసం **'శ్రమ సాంద్రత'** యొక్క సాంకేతికతలను ప్రోత్సహించండి.
4. **ఎస్ఎమ్ఇల, ఎస్ఎస్ఐ**లు కాదు, **ఆశయాన్ని, ప్రాధాన్యతను** గుర్తించండి. భారతీయ ఆర్థిక వ్యవస్థలో **90%** బాధ్యులు **ఎస్ఎమ్ఇ**లు కాగా అందుకు ప్రతిగా **ఎస్ఎస్ఐ**లది **7%** గనక, మనం **ఎస్ఎమ్ఇ**లోని **'ఎమ్'** మరియు **'ఇ'** యొక్క ప్రాధాన్యతను గ్రహించి గుర్తించాలి. *ఈ గుర్తింపుకు భారత ప్రభుత్వం, ఆర్థిక సంస్థలు, వ్యాపార వాణిజ్యాలు మద్దతును ఇవ్వాలి.*

## ప్రాధాన్యత 3- సాఫ్ట్‌వేర్‌గాక, ఆర్థిక వ్యవస్థ యొక్క ఎగుమతి కార్యకలాపాలు

1. **హోల్‌సేల్ మరియు రిటెయిల్ వ్యాపారం** ఐటికన్న **20 రెట్లు** పెద్దది (ఎక్కువగా ఉద్యోగాలను, జిడిపిని ఉత్పత్తి చేసేది)
2. **ఉత్పాదించే రంగం,** ఒక ఎంటర్‌ప్రైజ్‌గా, ఐటికన్న **18 రెట్లు** పెద్దది (75% ప్రభుత్వాదాయాన్ని ఉత్పత్తి చేస్తుంది)
3. **ఆరోగ్య సంరక్షణ,** ఒక ఎంటర్‌ప్రైజ్‌గా, ఐటికన్న **5 రెట్లు** పెద్దది (ఎక్కువగా ఉద్యోగావకాశాలను మరియు జిడిపిని ఉత్పత్తి చేస్తుంది)
4. **ప్రయాణం మరియు పర్యాటక రంగం,** ఒక ఎంటర్‌ప్రైజ్‌గా, ఐటికన్న **9 రెట్లు** పెద్దది (ఎక్కువ ఉద్యోగాలను మరియు జిడిపిని ఉత్పత్తి చేసేది)
5. **విద్యారంగం,** ఒక ఎంటర్‌ప్రైజ్‌గా, ఐటికన్నా **5 రెట్లు** పెద్దది (ఎక్కువ ఉద్యోగాలను మరియు జిడిపిని ఉత్పత్తి చేసేది)

సాఫ్ట్‌వేర్ మరియు **ఐటి,** ప్రపంచం యొక్క జిడిపిలో **1.5%** గనక మనం ఆర్థిక రంగం యొక్క మిగిలిన **98.5%**ని పరిశీలించాలి! *పైన చెప్పబడిన అయిదు ఆర్థిక కార్యకలాపాల ప్రాంతాలు కొన్ని ఉదాహరణలే. ఇంకా చాలా ఉన్నాయి.*

## ప్రాధాన్యత 4- మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం (యుఎస్ $ 500 బిలియన్లు)

*మౌలిక సదుపాయాల కోసం సంవత్సరానికి 4% నుండి 6% వడ్డీ రేట్లలో ఆర్థిక సహాయం అవసరం.* 'నిర్మాణానికి' దాదాపు 5 ఏళ్ళు ఆ తర్వాత ఆర్జన దశ, లాభనష్టాలు సమానమయేందుకు మరో 5 ఏళ్ళు పడుతుంది గనక, రుణం యొక్క అవధి 10-15-20 ఏళ్ళకు విస్తరించబడాలి. దీనికి సంబంధించిన బాండ్స్ తక్కువ వడ్డీ గలిగి, ప్రోత్సాహక అంశాలు మరియు పన్ను లాభాలు కలిగి ఉండాలి.

## ప్రాధాన్యత 5- నాయకత్వం మరియు మంచి పరిపాలన

*నాయకత్వం మరియు మంచి పరిపాలన యొక్క ప్రయోజనాలు పది వేర్వేరు వ్యాసాలలో* ముఖ్యంగా నొక్కిచెప్పబడ్డాయి. "ఇందులోని విషయాలు" అన్న పేజీని చూస్తే, మా వ్యాసాలలో దాదాపు 70% **'ప్రజలపై ఆధారపడినవి'**, నాలుగు **నాయకత్వం** గురించి, ఆరు **పరిపాలన** గురించి మరియు ఎనిమిది **'మానవ వనరుల వికాసం'** గురించి.

## ప్రాధాన్యత 6- పై 5 ప్రాధాన్యతగల అంశాల గురించి జాగృతిని కల్పించే కార్యక్రమం

**'భారతదేశాన్ని మార్చడం'** అన్న మా 32-36 పేజీల చిన్న పుస్తకాన్ని ఉపయోగించి. తప్పనిసరిగా జాగృతిని, పరిష్కారాలతో, క్రియాత్మకమైన ప్రణాళికలతో కల్పించడం మా ప్రధాన లక్ష్యం. మా చిన్న పుస్తకం *ఆ దిశలో ఒక చర్య.* దాంట్లో, **నాయకత్వం, పరిపాలన, మానవ వనరుల వికాసం, ఎంటర్‌ప్రైజ్** మరియు **ఆర్థిక వ్యవస్థపై** 26 వ్యాసాలు, నోట్స్ ఉన్నాయి. మా వెబ్‌సైట్ **www.wakeupcall.org** ఈ చిన్న పుస్తకం కన్న మరెన్నో వివరిస్తుంది. అంతేగాక, **ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, గుజరాతీ, మరాఠీ, తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఒరియా, అస్సామీస్** మరియు **పంజాబీ** రూపాంతరాలలో కొన్ని సంబంధిత భాగాలు లభిస్తున్నాయి.